జీవించేవారు. అన్నం కూడా దొరకదు. రోజూ రొట్టెలు చేసుకుంటూ అవే తినేవాళ్లు.. రోజు రొట్టెలు చేసే సమయంలో ఆమె చేతివేళ్లు కాయలు కాస్తుండేవి.. అవి చూసిన పిల్లగాడు నానమ్మను అడగడంతో.. ఆమె ఏమిచేయాలి రా.. రోజూ రొట్టెలు చేతితో చేయడంతో ఇలా కాయలు కాస్తున్నాయి రా.. అని చెప్పింది. నా కోసం నానమ్మ ఇంత కష్టపడుతుందే అనే భావన పిల్లగాడి మనసులో కలుగుతుంది. ఒకరోజు ఆ ఊర్లో జాతర జరుగుతున్న సమయంలో నానమ్మ నాకు రెండు నాణేలు ఇవ్వవా అని అడుగుతాడు.. జాతరలో తన స్నేహితులు కళ్ల అద్దాలు కొంటారు.. అయితే ఈ పిల్లగాడు రెండు నాణేలతో సర:తాలు కొని నానమ్మకు గిఫ్ట్‌గా ఇస్తాడు.. ఆ నానమ్మ పిల్లగాడుని పట్టుకుని ముద్దు పెట్టుకుంటుంది". ఈ కథ అయిపోతుంది. ఈ కథ భారతదేశంలో అతిపెద్ద ప్రసిద్ధమైన ప్రేమ్‌చంద్ రాసిన కథ.

ప్రపంచంలో ఎన్నో ఉద్యమాలు ఉన్నాయి కానీ, పిల్లలకంటూ ఉద్యమం లేదు.. ఆ ఉద్యమాన్ని నడిపించే వ్యక్తే వేదకుమార్‌గారు. ఇది మాములు ఉద్యమం కాదు. ఉన్న ఆస్తులు అన్నీ అమ్ముకునే ఉద్యమం. ఈ ఉద్యమం పిల్లలకే అంకితం. నా హృదయం పిల్లలకే అంటూ బాల చెలిమిని ప్రారంభించారు. కనుక పిల్లల్లో ఒక మొక్క లాగా పెరిగేటటువంటి ఒక స్వభావాన్ని తీసుకొస్తున్నారు. నేను కూడా ఒక కవితను రాసుకున్నాను. "రేపటి అమ్మనాన్నల బాల్యం" అని, ఇప్పటి అమ్మనాన్నలు ఎట్లా ఉంటారో.. మనం కూడా అట్లనే తయారు అవుతాము. సమాజంలో అందరి సమస్యలు కనిపిస్తున్నాయి... కానీ, పిల్లల కన్నీళ్లు కనిపించడం లేదు. పిల్లలు కన్నీళ్లు ఎలాంటివి అంటే చెరువుల్లో చేపలకు ఉన్న కన్నీళ్లులాంటివి. ఈ దుఃఖాన్ని తొలగించడానికే ఇలాంటి బాల చెలిమి, బాలసాహిత్యం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాను.

**పద్మిని రంగరాజన్ - స్ఫూర్తి డైరెక్టర్ :**



నేను ఈ కళకు రావడానికి కారణం మా నాన్న గారే.. తను నాటక రంగంలో ఉండి హరికథలు, ప్రవచనాలు చెప్పేవారు. అయితే, నాన్న చెప్పిన కథలను మళ్లీ నన్ను అడిగేవారు.. ఏ కథ చెప్పాను.. ఏ ప్రవచనం చెప్పాను అని.. అందుకు నాకు ఇష్టం లేకపోయినా అని విని చెప్పేదాని.. ఆ తర్వాత కూడా నేను ఎక్కువ మాట్లాడుతానని వేరేవేరే కళల్లో (డ్యాన్స్ లాంటివి) చేర్పించేవారు.. ఆ తర్వాత నేను ట్యూషన్ చెప్పేదాన్ని.. ఈ ట్యూషన్ కు వచ్చే పిల్లలతో సరదాగా ఉండేదాన్ని.. చివరకు నేను చదివిందే చేప్పేదాన్ని.. మళ్లీ పిల్లలకు కథలు చెప్పడం, పిల్లలతో ఆడుకోవడం, బొమ్మల కళలు వచ్చేశాయి. ఆ తర్వాత నాకు బాబు పుట్టినప్పుడు నేను దూరంగా ఉండేదాన్ని.. దీనిని గమనించిన మా నాన్న నాకు కొన్ని సూక్తులు చెప్పారు.. బాబుతో ఎక్కువగా టైం కేటాయించు. బాబుకు కథలు చెప్పు, పాటలు నేర్పు అని చెప్పారు.. అట్లా చేసినప్పుడు ఎక్కువగా పక్కింటి పిల్లలు వచ్చేవారు.. మా బాబు వచ్చేవాడు కాదు.. అయినా సరే నేను ఆ పిల్లలకు కథలు, పాటలు చేప్పేదాన్ని.

ఒకసారి పిల్లలను టీచర్ ఓ ప్రశ్న అడుగుతున్నాడు.. ఆ ప్రశ్న మేక ధర 50 రూపాయలు.. మూడు మేకల ధర ఎంత అని అడిగారు.. అందరూ వెంటనే 150 రూపాయలు అని చెప్పారు.. కానీ, ఓ బాలుడు మాత్రం ఏమీ చెప్పలేదు.... వెంటనే ఆ బాలుడిని బయటకు పంపించారు. నేను ఆ బాలుడిని అడిగినాను జవాబు అదే కదా అని.. వెంటనే ఆ బాలుడు కాదు మేడమ్ కిలో మటనే 300 రూపాయలు ఉంది.. మేక 50 రూపాయలు ఏంటి మేడమ్ అని అన్నాడు.. వెంటనే నేను షాక్ అయ్యాను.. ఆ బాలుడు చెప్పింది నిజమే కదా అని.. అప్పుడు తెలిసింది పెద్దవాళ్ల ఆలోచనకు పిల్లలు ఆలోచించాలి అనుకునేది తప్పు... పిల్లలు ఎట్లా ఆలోచింపజేస్తారో మనం దిగిపోవాలని.. నేను ఆదిలాబాద్‌లో గిరిజన పిల్లలతో పనిచేశాను.. వాళ్లు కొంచెం ధైర్యంగా ఉంటారు. ఒక గిరిజన పిల్లగాడు వచ్చి నాతో మాట్లాడాడు. మేం అడవికి వేటకు వెళతాం.. అడవిలోని పందులను, కుందేళ్ళను వేటాడి తెచ్చుకుంటామని చాలా ఉత్సాహంగా చెప్పడంతో.. వెంటనే మా పిల్లవాడు కూడా ఈ సారి మీరు వెళ్లేటప్పుడు నన్ను కూడా తీసుకెళ్లండి అని అన్నాడు.. వెంటనే నాకు ఆశ్చర్యం వేసింది.. మా పిల్లగాడికి పిల్లి అంటే భయం.. అలాంటిది అడవికి వేటకు వెళతాను అన్నాడే అని.. ఇది పిల్లలకు ధైర్యం ఇచ్చే అంశం. బాలలతో సంభాషించి వారికి విషయాన్ని సులభంగా అందిచగల్గడం ఎంతో అవసరమన్నారు. రచయితలు బాలల అభిరుచులను గమనించి తమ రచనలను అందించాలన్నారు.

చిన్నప్పుడు ఉన్న ఉత్సహం, ఉల్లాసం 7వ తరగతి లేక 8వ తరగతికి వచ్చే వయస్సుకు కొంచెం తేడా వచ్చేస్తుంది.. వాళ్లు పెద్దవాళ్లను చూసి, మనలాంటివాళ్లను చూసి అట్లా అయిపోతున్నారో, లేక మన ఒత్తిడితో అట్లా అయిపోతున్నారో నాకు తెలియదుకానీ, పిల్లలు చిన్నప్పుడు ఉన్న విధానం కొంచెం వయస్సుకు వచ్చే సరికి తేడా వచ్చేస్తుంది. ఇలాంటి పిల్లలకు ఆలోచనా విధానం కల్పిస్తే వాళ్లు కూడా తప్పకుండా బాగా చదువుతారు, బాగా రాస్తారు..ఇలాంటి వాళ్ల కోసం ఏదైనా ఒక పత్రిక, లేక ఏదైన సదస్సును ఏర్పాటు చేసి పిల్లలకు అందజేస్తే మార్పు రావచ్చని ఓ సందర్భంలో వేదకుమార్ గారితో చర్చించడం జరిగింది. ఇప్పుడు ఇలా పిల్లల కోసం బాల చెలిమి ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం. పిల్లలకు ఏమి కావాలి, వాళ్లు ఏమి అనుకుంటున్నారు.. వాళ్లకు ఎలాంటి కథలు చెప్పాలి, వాళ్లలోని మేధస్సును ఎలా పెంచాలి, తదితర అంశాలపై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, చర్చించడం, అలాగే పిల్లలకు తెలపడం చాలా సంతోషంగా ఉంది.

**డాక్టర్.ఎస్.రఘు :**



ఈ తొమ్మిదవ బాలచెలిమి ముచ్చట్లులో నేను దాదాపు అన్ని బాలచెలిమి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. నిజానికి చెలిమి అనేది చెలమ... అంటే మన అంతరంగంలో ఉండేటట్టు ఉండే జ్ఞాపకాల అలలు.. జ్ఞాపకాల ద్వారా ఆగనటువంటి బాల